
# యూరియా కోసం రైతుల నిరీక్షణకు తెరపడేదెప్పుడు..?

**● బుకింగ్ యాప్ రైతులకు శాపంగా మారింది ● ఢిల్లీ మాధవరెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మండల నాయకులు**



**తొలి అక్షరం/చౌటుప్పల్. జులై 09:** ఎకరానికి రెండు మూటల యూరియా అవసరమైన ఈ సమయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా బుకింగ్ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు ఉపయోగపడాల్సింది పోయి సమస్యగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని చౌటుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు. ఐదు ఎకరాల భూమి ఉన్న రైతుకు రెండు యూరియా సంచులు మాత్రమే, ఐదు ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతుకు మూడు సంచులు మాత్రమే బుక్ చేసుకునే అవకాశం కల్పించడం వల్ల పంట అవసరాలకు సరిపడా యూరియా అందడం లేదని వారు చెబుతున్నారు.అంతేకాకుండా ఒకసారి బుకింగ్ చేసుకున్న తర్వాత మరోసారి బుకింగ్ చేసుకోవాలంటే 20 రోజుల గ్యాప్ ఉండటం రైతులకు మరింత భారంగా మారింది. పంట కీలక దశలో ఉండగా అవసరమైన సమయంలో యూరియా అందక దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.యాప్‌లో తరచూ "బుకింగ్ ఫెయిల్డ్ ", "యూరియా నాట్ అవైలబ్లె " వంటి సందేశాలు రావడంతో రైతులు గంటల తరబడి నిరీక్షించినా ఫలితం లేకుండా పోతోందని వాపోతున్నారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియా కొరతను నివారించడంతో పాటు బుకింగ్ విధానాన్ని సులభతరం చేయాలని, ఎలాంటి పరిమితులు లేకుండా రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఎమ్మెల్యే వేములను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం



**తొలి అక్షరం/రామన్నపేట జులై 9:** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన గడ్డం యాదగిరి ఇటీవల టీపీసీసీ ఎస్సీ సెల్ స్టేట్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సత్కరించినారు. అనంతరం పార్టీ బలోపేతానికి కృషి చేస్తా అని తెలిపినారు ఈ కార్యక్రమంలో అంజయ్య స్వామి పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని టీ.ఎస్, ఆర్,జెసి, గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ జులై 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు లో భాగంగా నెక్కొండ మండలంలోని తెలంగాణ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు సభ్యత్వం ఇచ్చి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలలో భాగంగా పాఠశాలల్లోని డార్మెటరీలో అదేవిధంగా వీధిలైట్ల ఏర్పాటు కోసం మరియు పాఠశాలలో అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని, అదేవిధంగా గురుకులాల కామన్ టైం టేబుల్ సాధించామని గురుకుల సిబ్బందికి త్వరలో 010 విధానం అమలులోకి వస్తుందని అన్నారు అలాగే హెల్త్ కార్డ్స్ ఇప్పించడానికి కూడా కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా మంచి ఫిట్మెంట్ తో కూడిన పిఆర్సి ని త్వరలోనే ప్రభుత్వం ప్రకటించుటకు కృషి చేస్తానని అదేవిధంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ల



పరిష్కారానికి కూడా కృషి చేస్తానని మరియు ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పి ఆర్ టి యు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి మరియు నకిరెడ్డి మహేందర్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కటకం రఘు నెక్కొండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాలోత్ ప్రతాప్ సింగ్ అంకం ప్రవీణ్ అదేవిధంగా రాష్ట్ర అసోసియేట్




అధ్యక్షులు గురిజాల శ్రీధర్ రెడ్డి రాపోలు యాకయ్య కక్ర యాకూబ్ రెడ్డి తంగేళ్లపల్లి రవీంద్రనాథ్ మరియు వడ్డే శ్రీనాథ్ అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి రామారపు రవి ,జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల ప్రభాకర్ అదేవిధంగా మండల కార్యవర్గ సభ్యులు ఐలయ్య, బిక్షపతి, వీరన్న, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంద్రపాలనగరం చేనేత సహకార సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం...






**తొలి అక్షరం/రామన్నపేట జులై 9:** రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ చేనేత సహకార సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గురువారం సంఘం కార్యాలయంలో ప్రమాణస్వీకాత్సవ కార్యక్రమం నిర్వహించారు. సంఘంఅధ్యక్షులు రవ్వ నరసింహ, ఉపాధ్యక్షులు సబ్బం రమేష్, కార్యదర్శి మిర్యాల నరేష్, డైరక్టర్స్ రవ్వ అశోక్ కుమార్, తౌటం పాండు, మిరియాల సత్తయ్య, సబ్బం నరేందర్, తౌటం పార్వతమ్మ, దొంత లావణ్య లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత వృత్తిదారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను సన్మానించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు







**తొలి అక్షరం/రామన్నపేట జులై 9:** రామన్నపేట మండలం బాచుప్పల ప్రాథమిక పాఠశాలలో 3 ఉన్న అడ్మిషన్స్ 19 కు పెరగడం లో పాఠశాల ఉపాధ్యాయులకు సహకరించడమే కాకుండా ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన 2 వ తరగతి అమ్మాయి ని తమ ఊరి ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఒక విద్యా వాలంటీర్ ను నియమించి ఆదర్శంగా నిలిచిన బాచుప్పల సర్పంచ్ బాచుప్పల మాధవీ భూపాల్ ను మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి అభినందించి సన్మానించారు. గురువారం పాఠశాల తనిఖీ లో భాగంగా బాచుప్పల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను ప్రశంసించారు . ఇదే విధంగా ప్రతీ ఊరి ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల ను పరి రక్షించు కోవాలని కోరారు. అదే విధంగా ప్రతీ పాఠశాల లో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని , వాటర్ ట్యాంక్ లను శుభ్రంగా ఉంచుకోవాలని తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని సూచించారు. కుంకుడుపాముల, సూరారం, తుర్కపల్లి పాఠశాలలను కూడా సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల బాచుప్పల

# ఎర్రబెల్లిగూడెం పీఏసీఎస్ చైర్మన్ పీఠం బీసీలకే దక్కాలి: కాంగ్రెస్ ఓబీసీ నేత హరికృష్ణ డిమాండ్

**తొలి అక్షరం ప్రతినిధితో కాంగ్రెస్ ఓబీసీ నాయకులు హరికృష్ణ మాట్లాడుతూ సహకార సంఘం ఏర్పడిన నాటి నుంచి జనరల్ కేటగిరీనే.. ఈసారైనా సామాజిక న్యాయం జరగాలి సీఎం రేవంత్ రెడ్డి పాలనలో బడుగులకు ప్రాధాన్యత.. పీఏసీఎస్ డైరెక్టర్ పదవుల్లోనూ జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జులై 09:** నెల్లికుదురు మండల కేంద్రంలోని ఎర్రబెల్లిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ పదవిని ఈసారి ఖచ్చితంగా బీసీలకే కేటాయించాలని కాంగ్రెస్ ఓబీసీ నాయకులు హరికృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన లి'తొలి అక్షరం'లి ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడుతూ.. సహకార రంగంలో వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎర్రబెల్లిగూడెం పీఏసీఎస్ ఏర్పడిన నాటి నుంచి ఎక్కువ కాలం జనరల్ కేటగిరీలోనే ఉండిపోవడం వల్ల అగ్రవర్ణాల వారే పదే పదే చైర్మన్ పదవులను దక్కించుకున్నారని, ఈసారి ఆ సంప్రదాయానికి స్వస్తి పలికి బీసీలకు అవకాశం ఇవ్వాలని కోరారు.రాష్ట్రంలోని పీఏసీఎస్లలో బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం చైర్మన్ స్థానాలతో పాటు డైరెక్టర్ పదవుల్లోనూ సమాన ప్రాతినిధ్యం కల్పించాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుంది."ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని హరికృష్ణ కొనియాడారు. అదే స్ఫూర్తితో రాబోయే సహకార ఎన్నికల్లో జనాభా ఆధారంగా బీసీలకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు, రాజకీయ అవకాశాలు కల్పించి కాంగ్రెస్ మార్కు సామాజిక న్యాయాన్ని చాటాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# సిల్వర్ మెడల్ అందుకున్న ఆవుల విష్ణు






**తొలి అక్షరం/రామన్నపేట జులై 9:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన 12 వ బెటాలియన్ లో పోలీస్ విధులు నిర్వహిస్తున్న ఆవుల విష్ణు ఫిఫ్త్ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో యోగాలో ఆర్టిస్ట్ క్ గ్రూపులో సిల్వర్ మెడల్ అందుకోవడం జరిగినది. పోలీస్ అధికారులు గ్రామస్తులు అభినందనలు తెలిపినారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ మండల పిఏసిఎస్ మాజీ చైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ జులై 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో చిదురాల జ్యోతి -అశోక్ ల కూతురు, పి ఏ సీ ఎస్ మాజీ చైర్మన్ మారం రాము కోడలు కౌశిక, కమల కిషోర్ వివాహ మహోత్సవానికి హాజరై అక్షింతలువేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, రావుల భాస్కర్ రెడ్డి, కంటెం అమరేందర్, వార్డ్ మెంబర్ కందిక ఉమా వెంకన్న, భత్తుల శ్రీనివాస్, డోలి రవి,బొల్లం చందు, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్‌కు శిక్షణ ఇస్తున్న ఎంఆర్వో ఇక్బాల్

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ జిల్లా, ఖిలా వరంగల్ మండలం,రంగశాయి పేట గ్రామం,42 వ డివిజన్ కాపు వాడ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ లో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్ కు ఎం ఆర్ వో ఇక్బాల్ శిక్షణ ఇచ్చారు. 42 వ డివిజన్ లోని కాపు వాడలో బూత్ లెవెల్ ఆఫీసర్ నీలం కావ్య చేస్తున్న సర్ ఓటరు ప్రక్రియ ను పరిశీలిస్తూ... ఫోన్ అప్ లో ఆన్ లైన్ ఎన్యూమరేషన్ చేస్తున్న ఖిలా వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్ ఈ సందర్భంగా ఎం ఆర్ వో ఇక్బాల్ మాట్లాడుతూ... బూత్ లెవెల్ ఆఫీసర్లు అయోమయానికి గురి కాకుండా ఎన్యూమరేషన్ ఫారాలను నింపాలని... ఒక వేళ అర్థం కాక పోతే సంబంధిత అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని...ప్రజల ను కూడా అయోమయానికి గురి చేయ వద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్,నీలం వేణు,నీలం శ్రీధర్,నీలం కల్యాణ్ చందు పాల్గొన్నారు.



